
AP POSTAL H/RMY/101/2018-20
తెలుగు దినపత్రిక

కోస్తా ఎన్‌కౌంటర్

సంపుటి : 3 సంచిక : 224 | గురువారం, జనవరి 24, 2019 | Contact : 8919754345 | costaencounter@gmail.com | Costaencounterofficial | పేజీలు : 4 | వెల : 3/-
Published from Rajamahendravaram, Circulated in East, West Godavari, Vijayawada, Guntur, Visakhapatnam & Srikakulam



రిజర్వేషన్ల పద్మవ్యూహం



- కాపులకు సగం వాటాపై భిన్నాభిప్రాయాలు
- 10శాతం రిజర్వేషన్లతో సేఫ్‌జోన్లో కేంద్రం
- అడకత్తెరలో పోకచెక్కలా రాష్ట్రాలు
- ఏపిలో మరోసారి కాపుల రిజర్వేషన్ల సెగలు
- చట్టబద్ధతతో కూడినవి కావాలంటున్న ముద్రగడ
- మిగిలిన అగ్రవర్ణాల పేదలలో ఆందోళనతో కూడిన ఆశలు

అగ్రవర్ణాల రిజర్వేషన్లు.. రాజకీయ రగడకు తెర తీస్తున్నాయి. కేంద్రంలోని మోడీ సర్కార్‌కు.. రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వానికి



కోస్తా ఎన్‌కౌంటర్ ప్రత్యేక ప్రతినిధి, రాజమహేంద్రవరం : దేవుడు వరమిచ్చినా..అన్న చందంగా మారాయి పది శాతం రిజర్వేషన్లు. కేంద్రం అగ్రవర్ణాల పేదలకు 10శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చేసిన చట్టం..సాకారమయ్యే క్రమంలో అనేక అడ్డంకులు ఎదురుకానున్నాయి. ఎవరెవరికి ఎంత శాతం కల్పించాలన్న నిర్ణయాన్ని రాష్ట్రాలకు అప్పగించడంతో..సమస్య కొలిక్కి వచ్చే పరిస్థితుల కన్నా వివాదాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఈ 10శాతం రిజర్వేషన్ల రగడ అటు రాజకీయాలను కూడా వేడెక్కిస్తోంది. ఇటీవల మంత్రి వర్గ సమావేశంలో కాపులకు 5శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు అండ్ కో తీసుకున్న నిర్ణయం.. రాష్ట్రంలో మరోసారి రిజర్వేషన్ల తేనెతుట్టెను కదిపినట్టయింది. వాస్తవానికి రిజర్వేషన్ల అంశం పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలో రాజ్యాంగ సవరణ ద్వారా అమలు జరగాల్సిన ప్రక్రియ. అయితే ఈ విషయాలను ఏ మాత్రం పరి గణన లోకి తీసుకోకుండా 2014 ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇష్టారీతిగా - మిగతా 2లో..

జిల్లా అభివృద్ధే ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం

- విజన్ 2024 జిల్లా డాక్యుమెంట్ విడుదల...
- అన్ని విభాగాలలో అభివృద్ధి లక్ష్యాలు...
- వ్యవసాయం, నిర్మాణం, ప్రారిశ్రామిక, టూరిజం రంగాలపై గురి
- డిప్యూటీ సిఎం చినరాజప్ప



కోస్తాఎన్‌కౌంటర్, కాకినాడ సిటీ : జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని దానికి సంబంధించి విజన్ డాక్యుమెంటును డాక్యుమెంటును తయారు చేసుకోవాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేసాలు మేరకు తూర్పుగోదావరి జిల్లా విజన్ 2024 డాక్యుమెంటు తయారు చేయడం జరిగిందన్నారు ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప. కాకినాడ కలెక్టరేట్‌లోని ప్రజావాణి మీటింగ్ హాలులో కలెక్టర్ కార్తికేయ మిశ్రాతో కలసి హెూంమంత్రి చినరాజప్ప విజన్ 2024 డాక్యుమెంటును విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతోందని అన్ని జిల్లాల్లో 2024కు సంబంధించిన విజన్ డాక్యుమెంటును తయారు చేసుకోమని ముఖ్యమంత్రి ఆదేశించడంతో దానికి సంబంధించి వివిధ అంశాలపై ప్రభుత్వం ఏవిధంగా ప్రగతి సాధిస్తోందన్న దానిపై సవిరంగా లక్ష్యాలను నిర్ధేశించుకొని ఈ డాక్యుమెంటులో పొందుపరచడం జరిగిందన్నారు. ముఖ్యంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న అంశాలపై దృష్టి వాటిని మరింత అభివృద్ధి పరచేందుకు లక్ష్యాలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. వ్యవసాయం, నిర్మాణం, ప్రారిశ్రామిక, టూరిజం రంగాలలో అభివృద్ధి సాధించేందుకు దృష్టిసారించామన్నారు. జిల్లాలో వ్యవసాయ రంగం జిడిపి పరంగా ముందు వరుసలో ఉందని అలాగే ఆక్వారంగం కూడద గణీయమైన అభివృద్ధి సాధిస్తోందన్నారు. ఇప్పటికే పోలవరం, పురుషోత్తపట్నం వంటి ప్రాజెక్టుల ద్వారా రైతులకు నీటిని అందిస్తోందన్నారు. మెట్ట ప్రాంతానికి నీటిని అందించడం ద్వారా అక్కడి రైతులను అభివృద్ధిలోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. అనుబంధరంగాలైన ఫిషరీస్‌ను కూడా ముందుకు తీసుకెళుతున్నామన్నారు. ఇటీవల ఫిషరీస్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయిస్తున్నామని ఎగుమతులు కూడా పెరిగి జిల్లా మూడువ స్థానంలో ఉందన్నారు. తెలుగుదేశంప్రభుత్వం వీటికి తోడు నిర్మాణం రంగం బాగా పుంజుకుంటోందన్నారు. కోట్లాది రూపాయలతో నాలుగులైన్ల రోడ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కాకినాడ కత్తిపూడి నాలుగులైన్ల రోడ్డు ఇప్పటికే పూర్తయిందని అలాగే 300కోట్ల రూపాయలతో నాలుగులైన్ల రోడ్డుగా ఎడిబిరోడు అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాజమండ్రిలో విమానాశ్రయం అన్ని రకాల వసతులతో పూర్తయిందని దానిని తర్వలోకి అందుబాటులో తెస్తున్నామన్నారు. ఈ విమానాశ్రంయ ద్వారా పెద్ద విమానాలను కూడా ఇక్కడ నుంచి నడిపేందుకు వీలుగా తయారుచేసామని దానితో ఇతర ప్రాంతాలకు - మిగతా 2లో..

'కాపు రిజర్వేషన్లపై తప్పుదోవపట్టిస్తున్నారు'

టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు




కోస్తాఎన్‌కౌంటర్, అమరావతి : కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు వైకాపా, భాజపా నేతలు కుట్రలు పన్నుతున్నారని తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. ప్రతిపక్షాల కుట్రలను సమర్థంగా తిప్పికొట్టాలని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. తెదేపా నేతలు, కార్యకర్తలతో ఆయన బుధవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. కాపు రిజర్వేషన్లపై భాజపా, వైకాపా నేతలు తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. దిల్లీ వెళ్లి కాపు రిజర్వేషన్ల గురించి అడగలేని అసమర్థులు.. ఇప్పుడు కాపులకు మేలు చేసిన తెదేపాను నిందిస్తున్నారన్నారు. కాపుల రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ఆమోదించి దిల్లీ పంపామని.. దానిపై ఏనాడైనా భాజపా, వైకాపా నేతలు మాట్లాడారా అని ప్రశ్నించారు. కాపులకు రిజర్వేషన్లు ఇస్తామని నాటి ముఖ్యమంత్రి వైఎస్ మోసం చేశారన్నారు. కాపులకు 5శాతం రిజర్వేషన్లపై భాజపా, వైకాపాకు ఉన్న అభ్యంతరం ఏమిటని చంద్రబాబు నిలదీశారు. అవినీతిని 85 శాతం నియంత్రించామంటూ ప్రధాని మోదీ పేర్కొనడం హాస్యాస్పదమన్నారు. దావోస్‌లో రఘురామ్ రాజన్ వ్యాఖ్యలు మోదీ పాలనలోని డొల్లతనాన్ని బయట పెట్టాయన్నారు. భాజపా పాలనలో సంస్కరణలు పడకేశాయని ఆందోళన వ్యక్తం చేశారు. విపక్షాల కోల్‌కతా ర్యాలీ ప్రకంపనల నుంచి భాజపా తేరుకోలేదని చంద్రబాబు వ్యాఖ్యానించారు. భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, మోదీ వ్యాఖ్యల్లో అదే కనిపిస్తోందన్నారు. ఈవీఎంలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని.. ఆ చర్చను పక్కదారి పట్టించాలని భాజపా చూస్తోందని ధ్వజమెత్తారు. మళ్లీ బ్యాలెట్ పేపర్ కావాలనేది అందరి డిమాండ్ - మిగతా 2లో..



ఏపీలో అన్ని స్థానాల్లో పోటీ చేస్తాం : ఉమెన్ చాందీ

కోస్తాఎన్‌కౌంటర్, విజయవాడ : ఆంధ్రప్రదేశ్‌లో 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ సీట్లలో పోటీ చేస్తామని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి ఊమెన్ చాందీ స్పష్టం చేశారు. విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ కమిటీ సమావేశంలో వచ్చే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలపై చర్చించామని తెలిపారు. ఎన్నికల కమిటీలపై అధిష్ఠానానికి ఈవారంలోనే నివేదిక పంపుతామని వెల్లడించారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు ఎన్నికల కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్నికల ఏర్పాట్లపై ఈనెల 31న ఉదయం 10గంటలకు మరోసారి సమావేశమై చర్చిస్తామని తెలిపారు. ఫిబ్రవరిలో బస్సు యాత్ర నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. 13 జిల్లాల్లో బస్సు యాత్రపై ఈనెల 31న భేటీలో మరోసారి చర్చిస్తామన్నారు. రాహుల్ గాంధీ ద్వారానే ప్రత్యేక హెూదా సాధ్యమని - మిగతా 2లో..

జనవరి 26కు.. జనసేన తొలి జాబితా



కోస్తాఎన్‌కౌంటర్, అమరావతి : జనసేనాని అభ్యర్థుల కసరత్తు చేస్తున్నారు.. 2019 ఎన్నికల బరిలో పోటీ చేసే జనసేన తొలిజాబితా జనవరి 26కు విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఏపీలో ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో ఆయా పార్టీల అధినేతలు అభ్యర్థుల జాబితాను సిద్ధం చేస్తున్నారు. చివరి నిమిషంలో అభ్యర్థులు ప్రకటిస్తే గెలుపు అవకాశాలు తక్కువైనందునా అన్ని పార్టీలు తమ అభ్యర్థులను ముందుగానే ప్రకటించేస్తున్నాయి. అధికార పార్టీ ఇప్పటికే అభ్యర్థుల ప్రక్రియను ఖరారు చేస్తోంది. ఒక ప్రతిపక్ష అధినేత వైసీపీ సైతం తన పాదయాత్రలో కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటించేశారు. ఇక ఇప్పుడు జనసేన వంతు వచ్చింది. పవన్ కల్యాణ్ పార్టీ స్థాపించిన తర్వాత తొలిసారి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. జనవరి 26 రిపబ్లిక్ డే నాడు జనసేన అభ్యర్థుల తొలి జాబితా విడుదల చేసేందుకు పవన్ కల్యాన్ ముహూర్తం ఖరారు చేశారని సమాచారం. దీంతో ఆ పార్టీ నుంచి పోటీ చేయాలనుకుంటున్న ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. అధికారంలో ఉన్న టీడీపీ, ప్రతిపక్ష వైసిపిలకు ధీటుగా జనసేన అభ్యర్థులను ఖరారు చేసేందుకు సిద్ధమవుతుంది. ఇప్పటికే పార్లమెంటరీ నియోజకవర్గాల కమిటీ ఏర్పాటుకు సంబంధించి నివేదికలను ఆయన తెప్పించుకున్నారు. తొలుత కమిటీలను పూర్తి చేసి రిపబ్లిక్ డే రోజున తమ పార్టీ అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేయనున్నట్లు నిర్ణయించారని సమాచారం. ఇతర పార్టీల నుంచి పొత్తు కోసం ఒత్తిడి వస్తున్న తరుణంలో అభ్యర్థులను ప్రకటిస్తే తాను ఎవరితో లేననే స్పష్టమైన సంకేతాలు ఇచ్చినట్లు అవుతుందని పవన్ భావిస్తున్నారు. దీంతో అందరికీ కంటే ముందుగానే తానే తొలి జాబితా విడుదల చేసేందుకు సన్నద్ధం అవుతున్నారు. తొలి జాబితాలో తూర్పుగోదావరి, గుంటూరు, అనంతపురం, శ్రీకాకుళం జిల్లాల్లోని కొన్ని నియోజకవర్గాల - మిగతా 2లో..




రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ప్రియాంక గాంధీ

లఖ్‌నవూ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో యూపీఏ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ కుమార్తె, ప్రియాంకగాంధీ వాద్రా ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టడం ఖాయమైంది. ఇప్పటి వరకు అడపాదడపా ఎన్నికల ప్రచారాల్లో పాల్గొన్న ఆమె ఇప్పుడు నేరుగా రాజకీయాల్లోకి వచ్చారు. ఉత్తర్‌ప్రదేశ్ తూర్పు భాగానికి ఏఐసీసీ జనరల్ సెక్రటరీగా ఆమె నియమితులయ్యారు. యూపీ పశ్చిమ భాగానికి ఏఐసీసీ జనరల్ సెక్రటరీగా జ్యోతిరాదిత్య సింధియాను నియమించారు. ఏఐసీసీ జనరల్ సెక్రటరీ(ఆర్గనైజేషన్)గా - మిగతా 2లో..

న్యాయవాదుల డెత్ బెనిఫిట్ రూ.4 లక్షల పెంచడం హర్షణీయం

న్యాయవాదులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

ఏపి బార్ కౌన్సిల్ సభ్యులు ముప్పాళ్ళ సుబ్బారావు



కోస్తా ఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం క్రైం : న్యాయవాదుల డెత్‌బెనిఫిట్ రూ. 4లక్షలు పెంచడం హర్షణీయమని భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు ముప్పాళ్ళ సుబ్బారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. న్యాయవాదులకు - మిగతా 2లో..

జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళిక రూపొందించాలి

-జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా



కోస్టాఎన్కౌంటర్, కాకినాడ : జిల్లాలో రానున్న సార్వత్రిక ఎన్నికలకు జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధికార్లను ఆదేశించారు. జిల్లాలో పోలింగ్ స్టేషన్లలో మౌలిక సదుపాయాలు ఏర్పాట్లపై రిటర్నింగ్ అధికార్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో కాకినాడ కలెక్టరేట్లో బుధవారంనాడు నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలక్టరు మాట్లాడుతూ జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళిక రూపకల్పనకు అవసరమైన సమాచారాన్ని పొందుపర్చాలని, దీని ద్వారా ఎన్నికల నిర్వహణ సజావుగా జరుగుతుందన్నారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు సమగ్ర సమాచారాన్ని అందజేయాలన్నారు. జిల్లాలో ఎం.పీలు, ఎంపిటిసిలు, ఎంపిపిలు ఇతర ప్రజాప్రతినిధుల పేర్లు ఓటర్ల జాబితా ఉండాలని ఈ మేరకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు ఓటర్ల జాబితాను పరిశీలించాలన్నారు. అదే విధంగా గత 30 సంవత్సరాలకు చెందిన ప్రజాప్రతినిధుల డేటా అందజేస్తామని, ఆ డేటా ప్రకారం సంబంధిత ప్రజాప్రతినిధుల పేర్లను ఓటర్ల జాబితాలో పరిశీలించాలన్నారు. జిల్లాలో 47,237 వికలాంగులను ఓటర్లుగా గుర్తించడం జరిగిందని, ఇంకా 5 నుండి 6 వందల వరకు ఓటర్లుగా నమోదయ్యే అవకాశం ఉన్నందున పింఛన్ పొందే వికలాంగుల డేటా ద్వారా వారిని గుర్తించాలన్నారు. ఓటర్ల జాబితా తుది ప్రచురణ జరిగినందున ఓటర్ల పేర్లను ఎన్నికల కమిషన్ అనుమతి లేకుండా తొలగించే అవకాశం లేదన్నారు. ఆయా నియోజకవర్గాల్లోని బిఎల్ఓలు, సూపర్వైజర్ల వివరాలను ఎన్నికల కమిషన్ వెబ్సైట్లో అప్లోడ్ చేయాలన్నారు. జిల్లాలోని ఆయా నియోజకవర్గాలలో ప్రతిపాదించిన పోలింగ్ స్టేషన్లు అన్నింటినీ రిటర్నింగ్ అధికారులు స్వయంగా పరిశీలించాలని, ఆయా పోలింగ్ స్టేషన్లలో మౌలిక సదుపాయాల కల్పన పూర్తి స్థాయిలో చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ రంపచోడవరం నిషాంత్ కుమార్, సబ్ కలక్టర్ వి.వినోద్ కుమార్, రాజమహేంద్రవరం మున్సిపాల్ కార్పొరేషన్ కమిషనర్ సమిత్ కుమార్ గాంధీ, సబ్‌కలక్టర్ సాయికాంత్ వర్మ, జేసి-2 సిహెచ్.సత్తిబాబు, డిఆర్ఓ ఎన్వివిఎస్ సుబ్బలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జనసేన విజయాన్ని కాంక్షిస్తూ.. ప్రత్యేక పూజలు



కోస్టాఎన్కౌంటర్, కడియం : జనసేన విజయాన్ని కాంక్షిస్తూ, 2019లో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని తూర్పు గోదావరి జిల్లా కోఆర్డినేటర్ మేడ గురుదత్ ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం రాజమండ్రి రూరల్, నియోజకవర్గంలో హుకుంపేట, కడియం, మురమండ, గ్రామాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీర మహిళ కళ్యాణి గట్టి నరసయ్య , పుల్ల రామారావు, కిమిడి శ్రీరామ్, ఏడిద బాబి, కామిరెడ్డి పెద్దకాపు, పాలంసెట్టి వాసు, వల్లేపల్లి రాజేష్, ఆకుల రాంబాబు, రంజీ, ప్రేమ్, రత్నం సూరిబాబు, కోటిపల్లి వెంకటేశ్వరరావు, చెరుకూరి నాగేశ్వర రావు, ఉండమట్ల ప్రభాకర్, మర్రి శంకర్, అచ్యుత్, మామాజీ. తదితర జనసైనికులు పాల్గొన్నారు.

కందుల పరామర్శ



కోస్టాఎన్కౌంటర్, కడియం : ఇటీవల కడియం గ్రామంలో మరణించిన పడాల చందరావు , రావిపాటి వీరచందరావు, కొత్తపల్లి సత్యనారాయణ, సింగవపూడి సూర్యనారాయణ, కుటుంబసభ్యులను రాజమహేంద్రవరం శాసనమండలి మాజీ సభ్యులు జనసేన నాయకులు కందుల దుర్గేష్ పరామర్శించారు. ఆయనతోపాటు చిలుకూరు నాగేశ్వరరావు, మర్రి శంకర్, తామేష్ల వెంకటేశ్వర్లు , ఉండమట్ల ప్రభాకర్, కామిరెడ్డి వెంకటేష్, చల్ల అంజిబాబు, బొర్రా రామకృష్ణ, కోపిశెట్టి రాజేష్, పరిమి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

పౌరాణిక నాటక ప్రదర్శన



కోస్టాఎన్కౌంటర్, కడియం : ఈనెల 23 నుండి 27 వ తేదీ వరకు పౌరాణిక నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీ లక్ష్మి గణపతి ఆలయ కమిటీ తెలిపింది శ్రీ శిరిడి సాయి నాట్య కళా సమితి వ్యవస్థాపకుడు చింతలపాటి శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో ఈ నాటక ప్రదర్శనలు నిర్వహిస్తున్నామన్నారు 23వ తేదీ శ్రీ కృష్ణ తులాభారం 24వ తేదీ సత్యహరిచంద్ర 25వ తేదీ భక్త చింతామణి 26వ తేదీ సాయి బాబా కటాక్షం 27వ తేదీన శ్రీ శ్రీనివాస కళ్యాణం నాటకాల ప్రదర్శనలు జరుగుతాయని అన్నారు అప్ల సూచనాత్మక మరియు సాంస్కృతిక సమితి శ్రీ లక్ష్మి గణపతి ఆలయ కమిటీ సహకారంతో జరిగే ఈ ప్రదర్శనలను కడియం మండలం లో పరిసర గ్రామ ప్రజలంతా విచ్చేసి జయప్రదం చేయాలని వారు కోరారు.

రిజర్వేషన్ల పద్మవ్యూహం

హామీల వర్షం కురిపించారు. అప్పటి వరకు కాపులకు బిసి రిజర్వేషన్లు అన్న అంశం పెద్దగా ఎవరి మస్తిష్కాలను ఇబ్బంది పెట్టలేదు. అలాగే రజకులను ఎస్టీలలో చేరుస్తానని కూడా హామీలిచ్చారు. ఈ హామీలే తర్వాత చంద్రబాబు ప్రభుత్వం మెడకు చుట్టుకున్నాయి. కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం కాపు రిజర్వేషన్ల కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టే స్థాయిలో ఉద్యమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని చక్రబంధం చేసారు. ఈ వత్తిళ్ళ నుంచి బయట పడడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు..రాజకీయంగా కాపులు మిగిలిన వారి కన్నా పటిష్ట స్థితిలో ఉన్నప్పటికీ వారికి వరాల జల్లు కురిపించారు. కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి..పదవుల పందేరంతో పాటు వేలకోట్ల నిధులను కేటాయించారు. కాపులు, బిసిల మధ్య దూరం పెంచారు. నాలుగేళ్ళుగా కాపులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తుండడంతో బిసిలు రగిలిపోతూ వచ్చారు. రాష్ట్రంలో తన ప్రభుత్వాన్ని ఇబ్బంది పెడుతున్న కాపు ఉద్యమం..ముద్రగడ పద్మనాభం పంతం నుంచి వ్యూహాత్మకంగా బయట పడేందుకు సిఎం చంద్రబాబు 2017 సెప్టెంబరు 2న కేబినెట్‌లో తీర్మాణం చేసి కేంద్రానికి పంపారు. కాపులకు బిసి రిజర్వేషన్లు కల్పించాలంటూ బంతిని కేంద్రం కోర్టులోకి నెట్టి చేతులు దులుపుకున్నారు. కాపు రిజర్వేషన్ల మాదిరిగానే దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో రిజర్వేషన్ల వివాదాలు కేంద్రాన్ని ఇబ్బందుల్లోకి నెట్టేవిధంగా తయారయ్యాయి. ఈ నేపథ్యంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వీటన్నింటికి చెక్ పెట్టే విధంగా కీలక నిర్ణయం తీసుకుంది. ఏడు దశాబ్ధాలుగా ఉన్న డిమాండ్..అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్ల అంశాన్ని చాపకిందనీరు లా తెరపైకి తీసుకువచ్చి వ్యూహాత్మకంగా వాటిని చట్టంగా మార్చింది. అయితే ఎవరెవరికి ఎంత శాతం ఇవ్వాలన్న అంశంపై రాష్ట్రాలకు నిర్ణయాధికారాన్ని కట్టబెట్టింది. ఇది పైకి చెప్పుకోవడానికి బాగానే ఉన్నప్పటికీ..సక్రమంగా రిజర్వేషన్ల పంపకాలు జరగకపోతే ఆయా రాష్ట్రాల్లో తలెత్తే వ్యతిరేకతలు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు కొత్త తలనొప్పిలను తెచ్చి పెట్టనున్నాయి.

ఏపిలో కాపులకు.. సగం

ఆంధ్రప్రదేశ్‌లో ముద్రగడ పద్మనాభం సాగిస్తున్న కాపు ఉద్యమానికి చరమగీతం పాడడంతోపాటు కాపులను టిడిపి నుంచి పక్కపార్టీలకు వెళ్ళకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు పక్కా వ్యూహాన్నే రచించినట్లు కనిపిస్తోంది. దీనిలో భాగంగా కాపులకు కేంద్రం ప్రకటించిన 10శాతం రిజర్వేషన్లలో 5శాతం కాపులకు కేటాయిస్తూ కేబినెట్‌లో తీర్మాణించింది. అయితే ఆంధ్రప్రదేశ్‌లో కాపులతో పాటు క్షత్రియ, వైశ్య, రెడ్డి,కమ్మ, బ్రాహ్మణ కులాలున్నాయి. వీటిలో కూడా నిరుపేదలున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ అగ్రవర్ణాల్లో నిరుపేదలు..దశాబ్ధాలుగా విద్య, ఉద్యోగాలలో అత్యద్భుత ప్రతిభాపాఠవాలను ప్రదర్శిస్తున్నప్పటికీ అన్యాయానికి గురవుతున్నారు. దేశవ్యాప్తంగా రాజ్యాంగ బద్ధంగా అమలవుతున్న 49.5శాతం రిజర్వేషన్ల పరిధిలో వీరంతా లేకపోవడం వల్ల వీరు నష్టపోతూ వచ్చారు. ఒక ప్రతిభ కలిగిన అగ్రవర్ణ విద్యార్ధి ఉన్నత చదువులు లేదా ఉద్యోగ అవకాశాల విషయంలో అన్యాయానికి గురవుతూ రావడంతో ఆయా కులాల్లో తీవ్ర స్థాయిలో అసహనం పేరుకు పోతూ వచ్చింది. ఈ నేపథ్యంలో సాంప్రదాయబద్ధమైన 49.5శాతం రిజర్వేషన్లను ముట్టుకోకుండానే ప్రధాని మోదీ ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం అందరిలోను హర్షాన్ని నింపిందనే చెప్పాలి. ఈ నిర్ణయం న్యాయస్థానాల్లో ఎంత వరకు నిలబడుతుంది అన్న పక్కన పెడితే..ప్రస్తుతానికైతే దేశవ్యాప్తంగా సంచలనమే అయ్యింది. ఇక రాష్ట్రాల వరకు వస్తే..ఆయా అగ్రవర్ణాల పేదలను పక్కాగా లెక్కించాల్సి ఉంటుంది. అగ్రవర్ణాల్లోని పేదల సంఖ్య పారదర్శకంగా లెక్కించాలి. జనాభా ప్రాతిపదికన వారికి 10శాతం రిజర్వేషన్లలో ఎంత శాతం కల్పించాలో నిర్ణయించాలి. కానీ ఇదేమి చేయకుండానే ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ప్రభుత్వం ఏకపక్షంగా కాపులకు 5శాతం రిజర్వేషన్లంటూ ప్రకటించడంపై భిన్న రీతిలో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. జనాభాను ప్రాతిపదికగా తీసుకుంటే తమకు 6శాతం వరకు రిజర్వేషన్లు వస్తాయని కాపు సామాజిక వర్గ మేధావులు అంచనా వేస్తున్నారు. అదే సమయంలో మిగిలిన అగ్రవర్ణ పేదల్లో కూడా ఒక్క కాపులకే సగం శాతం కేటాయించేస్తే తమ పరిస్థితి ఏంటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అసలు రాష్ట్రంలో అగ్రవర్ణాలు ఎన్ని ఉన్నాయి? వారిలో ఎంత శాతం పేదలున్నారు? అన్న విషయాలపై ప్రభుత్వం స్పష్టత నివ్వకుండా.. అసెంబ్లీలో చర్చించకుండా ఓటుబ్యాంకు రాజకీయాలతో నిర్ణయాలు తీసుకోవడం పైనా సర్వత్రా దుమారం చెలరేగుతోంది.

ముద్రగడ ఆగ్రహం

ఈ పరిణామాల నేపథ్యంలో మరోసారి కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం తమ జాతి సంక్షేమం కోసం గళమెత్తుతున్నారు. బ్రిటీష్ కాలంలో బిసిలుగా రిజర్వేషన్లు అనుభవించిన కాపులకు మరల అదే తరహా రిజర్వేషన్లను అమలు చేసి చట్టబద్ధత కల్పించాలని డిమాండు చేస్తున్నారు. తన అనుకూల మీడియా ద్వారా ప్రచార ఆర్భాటంతో ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్న కాకమ్మ కథలను నమ్మే పరిస్థితి లేదని కుండ బద్దలు కొడుతున్నారు. కాపు సామాజిక వర్గానికి పూర్తి న్యాయం జరిగేంత వరకు వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేస్తున్నారు. సాధారణ, అసెంబ్లీ ఎన్నికలకు కేవలం మూడు నెలల సమయం మిగిలి ఉండడంతో..ఇప్పుడు కాపుల రిజర్వేషన్ల అంశం మరోసారి రాజకీయంగా సెగలు రేపుతోంది.

పద్మవ్యూహంలో..

త్వరలో జరగనున్న సార్వత్రిక, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్రం తీసుకున్న నిర్ణయం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమవుతోంది. దేశవ్యాప్తంగా అగ్రవర్ణాల ఓటు బ్యాంకుపై గురి పెట్టి కమలనాధులు సంధించిన రిజర్వేషన్ల అస్త్రం..పన్నిన పద్మవ్యూహం మిగిలిన రాజకీయ పక్షాలను ఊపిరి తీసుకోనివ్వకుండా చేస్తోంది. రాష్ట్రంలో బిజెపికి బద్ధ శత్రువుగా మారిన తెలుగుదేశం పార్టీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ రిజర్వేషన్ల పద్మవ్యూహంలో చిక్కుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. హడావుడిగా నిర్ణయాలు తీసుకుంటే వాటి పరిణామాలు ఓట్ల రూపంలో ఎదుర్కోక తప్పదు. అలాగని సరైన నిర్ణయం తీసుకోకపోతే ఎన్నికల సమయంలో బిజెపికి టార్గెట్‌గా మారక తప్పదు. ఈ 10శాతం రిజర్వేషన్లు ఎవరికి ఓట్లను రాలుస్తాయో? ఎవరికి నష్టాన్ని మిగులుస్తాయో? వేచి చూడాలి. వాస్తవానికి ఆంధ్రప్రదేశ్‌లో సీట్లను సాధించే సత్తా బిజెపికి 2014తో పోలిస్తే ప్రస్తుతం లేదనే చెప్పాలి. ప్రత్యేక హోదా సహా విభజన హామీల విషయంలో ఆపార్టీ తీసుకున్న నిర్ణయాలు ఏపిలో కమల వికాసాన్ని తిరోగమన బాట పట్టించాయి. ఈ రిజర్వేషన్ల పద్మవ్యూహం నుంచి ఏ పార్టీలు బయటకు వస్తాయో వేచి చూడాల్సిందే.

జిల్లా అభివృద్ధే ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం

విమాన కనెక్టవిటీ పెరుగుతుందన్నారు. రోడ్డు, రైలు, విమానాయాన సౌకర్యాలతో జిల్లా అన్ని రకాల రవాణా వసతులతో ముందువరుసలో ఉందన్నారు. ఇప్పటికే జిల్లాలో అనేక పరిశ్రమలు ఉన్నాయని వాటికితోడు ముఖ్యమంత్రి అనేక కంపెనీలను అనుమతలు మంజూరు చేసారన్నారు. 30వేల కోట్ల రూపాయలతో పెట్రోకెమికల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు, జిఎంఆర్ వంటి వాటికి ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపనలు చేసిన విజయాన్ని గుర్తుచేస్తున్నానన్నారు. ఓఎన్‌జిసి, ఆయిల్ రిఫైనరీలు, పెద్దాపురం ప్రాంతాలలో రైసు ఫ్యాక్టరీలు ఇలా అన్ని ప్రాంతాలలో కంపెనీలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఓఎన్‌జిసిలో గ్యాస్ నిక్షేపాలు అధికంగా ఉన్నాయని వాటిద్వారా మరిన్ని కంపెనీలు ఏర్పాటుకు అవకాశాలున్నాయన్నారు. జిల్లాలో యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా శిక్షణ నిస్తున్నామని ఉద్యోగ అవకాశాలు కల్పించే పనిలో జిల్లా యంత్రాంగం రాష్ట్రంలోనే ముందువరుసలో ఉందన్నారు. జాబ్‌మేళా నిర్వహించడం ద్వారా నిరుద్యోగ యువతకు ఇక్కడి అధికారులు పనిచేస్తున్నారన్నారు. టూరింజంపైన కూడా దృష్టిపెట్టామని జిల్లాలోని టూరిజం ప్రాంతాలను గుర్తించి వాటిని ఇప్పటికే అభివృద్ధి చేసామన్నారు. గోదావరి అందాలతోపాటు, సుదీర్ఘ సముద్రీతరం ప్రాంతాలతో పాటు కోనసీమ అందాలకు గానీ, ఇటు ఏజన్సీ ప్రాంతాలలో గానీ పెట్టిందిపేరుగా జిల్లా ముందకు సాగుతోందన్నారు. ఎకో టూరింజం పేరుతో ఏజన్సీప్రాంతాలైన మారేడుమిల్లి వంటి ప్రాంతాలలో అభివృద్ధిచేస్తున్నామని అలాగే కోరంగి, కోనసీమలలో పర్యాటక ప్రాంతాలలో అనేక ఏర్పాటు చేస్తున్నామన్నారు. కాకినాడ బీచ్‌ను అందాల సుందరంగా పర్యాటకులను అనువుగా తీర్చిదిద్దామని వీటిన్నింటి పరాటకులను ఆకర్షిస్తున్నామని వీరి సంఖ్యం గణనీయంగా పెరుగుతోందన్నారు. అలాగే సేవలరంగ పరంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు పెద్దఎత్తున టిడిపి ప్రభుత్వం చేస్తోందని 2వేల ఫెంక్షన్‌ను కూడా అమలు చేస్తున్నామన్నారు. అర్హులైనవారందరికీ రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. ఫెంక్షన్‌కు 50వేలమందికి భీమా 27 లక్షల మంది అమలు చేస్తున్నామన్నారు. అందరికీ నివాస గృహాలను ఇంచ్చేందకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇలా జిల్లాలో అనేక రకాల ద్వారా అభివృద్ధిచేసి 2024కల్లా రాష్ట్రంలోనే నెంబర్ వన్ జిల్లాగా తీర్చుదిద్దడమే టిడిపి ప్రభుత్వ లక్ష్యమని ఉపముఖ్యమంత్రి చినరాజప్ప తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి నాలుగు అంశాలపై దృష్టి సారించామని వాటి ఆధారంగా విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించడం జరిగిందన్నారు. వాటి ఆధారంగా అధికారిక యంత్రాంగం ముందుకు సాగుతుందని తెలిపారు. ఇప్పటికే వ్యవసాయం అభివృద్ధి దిశగా పయనిస్తుంటే నిర్మాణం రంగం విస్తృతంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఇప్పటికే అన్ని రంగాల అభివృద్ధికి కావలసిన మౌళికవసతులు కల్పిస్తున్నామని కలెక్టర్ కార్తికేయమిశ్రా తెలిపారు.

రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ప్రియాంక గాంధీ

కేసీ వేణుగోపాల్ నియమిస్తున్నట్లు అధిష్ఠానం ప్రకటించింది. ఫిబ్రవరి మొదటి వారం నుంచి ప్రియాంక గాంధీ తన బాధ్యతలను స్వీకరించనున్నారు. ఈ మేరకు ఏఐసీసీ ఓ ప్రకటనను విడుదల చేసింది. యూపీ తూర్పు ప్రాంతానికి భాజపా తరఫు నుంచి సీఎం యోగి ఆదిత్యనాథ్ స్టార్ క్యాంపెయినర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రియాంక వాద్రాను ఇప్పుడు ఆయనకు వ్యతిరేకంగానే రంగంలోకి దించారు. ఎన్నికల వేళ ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రియాంక గాంధీ రావడంపై పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై కాంగ్రెస్ సీనియర్ నేత మోతిలాల్ వోహ్రా మాట్లాడుతూ చాలా కీలక బాధ్యతలను ప్రియాంక గాంధీకి అప్పగించారని అన్నారు. యూపీ తూర్పు ప్రాంతాన్నే కాకుండా ఇతర ప్రాంతాల్లోను ఆమె ప్రభావం కనిపించనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ప్రియాంక తన తల్లి, సోదరుడి సొంత నియోజకవర్గాలైన రాయ్‌బరేలి, అమేథి ప్రాంతాల్లో జరిగిన ఎన్నికల ప్రచారాల్లో ఆమె పాల్గొన్నారు. అఖిలేశ్- మాయావతి పొత్తు నేపథ్యంలో యూపీలో ఎలాగైనా అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని ఉద్దేశంతో కాంగ్రెస్ అధ్యక్షుడు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

ఓటర్ల దినోత్సవంలో అందరూ భాగస్వాములు కావాలి

కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటర్లు అందరూ భాగస్వాములు కావాలని రాజమహేంద్రవరం సబ్-కలెక్టర్ సి.ఎమ్.సాయి కాంత్ వర్మ అన్నారు.బుధవారం స్థానిక సబ్-కలెక్టర్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి 25 వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓటు విలువ గురించి ప్రజలలో అవగాహన కల్పించుటకు 3కె రన్ నిర్వహించటం జరుగుతుందిని ఆయన తెలిపారు.ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు విలువ తెలుసుకొని తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అయన అన్నారు.ప్రజాస్వామ్యములో ప్రజలకు వారికి సేవచేసే నాయకులను ప్రభుత్వలను ఎంపిక చేసుకోవాలిని దీనికి సంబంధించి మీ వోటు హక్కు ద్వారానే సాధ్యం అగుతుందని ఆయన అన్నారు.25 వ తేదీ ఉదయం 6 గం లకు 3కె రన్ స్థానిక అర్ట్స్ కళాశాల నుండి పుష్కర ఘాట్ వరకు నిర్వహించటం జరుగుతుందిని తెలిపారు.ఈ రన్ లో విద్యార్థులు,ప్రభుత్వ ఉద్యోగులు,స్వచ్ఛందసేవా సంస్థలు,మునిసిపల్ కమిషనర్ పాల్గొంటారు.అదే రోజు ఉదయం 9గం పుష్కర ఘాట్ నుండి ఆనం కళాకేంద్రం వరకు ర్యాలీ నిర్వహించటం జరుగుతుందిని తెలిపారు.ఆనం కళాకేంద్రం నందు ఓటు హక్కుపై అవగాహన సదస్సు నిర్వహించటం జరుగుతుందిని ఆయన అన్నారు.3కె రన్ లో పాల్గొన్నా వారికి ఒకటి,రెండు,మూడు బహుమతులు అందజేయటం జరుగుతుందిని తెలిపారు.ఓటు హక్కు కలిగినప్పటినుండి ఎక్కువ సార్లు ఓటు హక్కు వినియోగించుకున్న వారిని సన్మానించటం జరుగుతుందిని ఆయన తెలిపారు.ఓటర్ల దినోత్సవ సందర్భంగా తలపెట్టిన కార్యక్రమాలు జయప్రదం చేయాలని ఆయన అన్నారు.కార్యక్రమంలో అర్బన్ తహసీల్దార్(ఇంచార్జి) ఎమ్.పవన్ కుమార్ తదితరులు ఉన్నారు.



మొదటిపేజీ తరువాయి

న్యాయవాదుల డెత్ బెనిఫిట్ రూ.4లక్షల పెంచడం హర్షణీయం

ఇచ్చిన హామీలలో ఒకటైన న్యాయవాదుల మరణానంతరం వారి కుటుంబ సభ్యులకు బార్ కౌన్సిల్ ద్వారా ఇచ్చే రూ.4లక్షలు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా మరణించిన న్యాయవాదుల కుటుంబాలకు అదనముగా మరో రూ.4లక్షలు ఇస్తూ ది.22-01-2018 వ తేదీన జీ.వో.నెం.4 ద్వారా ఆదేశాలను జారీ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా న్యాయవాదుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా అనేక ఆందోళనలు చెయ్యడం జరిగిందన్నారు.జూన్9, 2018 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు న్యాయవాదులకు అనేక హామీలు ఇచ్చారని గుర్తు చేసారు.వాటి ప్రకారం వైద్య ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని, హెల్త్ కార్డులు ఇస్తామని, బిసి, ఎస్‌సి, ఎస్‌టి జూనియర్ న్యాయవాదులకు స్టైపెండ్ రూ.5వేలు ఇస్తామని, న్యాయవాదులకు అర్బన్ హౌసింగ్ పథకంలో ప్రత్యేక నివాస భవనాలను నిర్మించి ఇస్తామని, బార్ అసోసియేషన్ స్థాయిని బట్టి లైబ్రరీ నిమిత్తం రూ.2లక్షలు వరకు ఆర్థికసాయం అందిస్తామని ఇచ్చిన హామీలను కుడా తక్షణమే అమలు చెయ్యాలని ముప్పాళ్ళ డిమాండ్ చేసారు.న్యాయవాదుల వెల్ఫేర్ ఫండ్ లో 35 సం.దాటిన వారిని కుడా సభ్యులుగా చేరుటకు ఒక అవకాశం ఇమ్మని కోరుతూ ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఇచ్చిన తీర్మానానికి అనుగుణంగా చట్టసవరణ చేయాలని ఆయన కోరారు.

ఏపీలో అన్ని స్థానాల్లో పోటీ చేస్తాం : ఉమెన్ చాందీ

ప్రజలు నమ్ముతున్నారన్నారు.

ఏపీలో పొత్తుల్లేవ్: రఘువీరా

ఆంధ్రప్రదేశ్‌లో ఏ పార్టీతోనూ పొత్తు ఉండదు.. ఇది ఏఐసీసీ నిర్ణయమని ఏపీ పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి తెలిపారు. సీడబ్ల్యూసీ భేటీలో పొత్తులపై నిర్ణయం రాహుల్‌గాంధీకే అప్పగించామని వెల్లడించారు. రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని రాష్ట్ర ప్రజలు కోరుతున్నారని, ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని రఘువీరారెడ్డి వివరించారు. ఫిబ్రవరి 1న బంద్‌కు సహకరించాలని ప్రత్యేక హోదా సాధన సమితి కోరిందని, బంద్‌ను విజయవంతం చేయాలని తీర్మానం చేసినట్లు చెప్పారు.

జనవరి 26కు.. జనసేన తొలి జాబితా

అభ్యర్థుల ప్రకటన ఉండే చాన్స్ ఉంది. జనసేన తొలి అభ్యర్థిగా ఇప్పటికే తూర్పు గోదావరి జిల్లాలోని ముమ్మిడివరానికి చెందిన పితాని బాలకృష్ణను ప్రకటించారు. ఇక రాజమహేంద్రవరం రూరల్ నుంచి కందుల దుర్గేష్, తుని నుంచి రాజా అశోక్ బాబు, కాకినాడ రూరల్ నుంచి అనిశెట్టి బుల్లెబ్బాయి, గన్నవరం నుంచి పాముల రాజేశ్వరీ, మండపేట నుంచి దొమ్మేటి వేంకటేశ్వర్లు ,రాజోలు నుంచి రాపాక వరప్రసాద్ పేర్లు ఉండే అవకాశం ఉంది. వీటితో మరికొన్ని నియోజవర్గాల అభ్యర్థుల లిస్టు ప్రకటించే అవకాశం ఉంది. ఇక గుంటూరు జిల్లా నుంచి నాదెండ్ల మనోహర్, తోట చంద్రశేఖర్ వంటి వారి పేర్లు తొలిలిస్టులో ఉండే అవకాశం ఉంది. కాగా అనంతపురం నుంచి ఇప్పటి వరకు రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రజా సేవలో ఉంటున్న ఇద్దరి పేర్లపై పవన్ దృష్టిసారించినట్లు సమాచారం. వీరి పేర్లు కూడా తొలి జాబితాలో ఉండేలా కనిపిస్తుంది. కాగా ఎన్నికల్లో తొలిసారి పోటీ చేస్తున్నందునా కొత్త అభ్యర్థులతో పాటు ఇప్పటికే ఎమ్మెల్యేలుగా పనిచేసిన జనసేనలో చేరిన వారి పేర్లు తొలి జాబితాలో ఖరారైనట్లు సమాచారం. ఎప్పడెప్పుడు జాబితా విడుదలవుతుందా అని ఎదురుచూస్తున్న జనసేన ఆశావహులతోపాటు పవన్ అభిమానులకు ఈ సమాచారం మరింత ఉత్కంఠను రేపుతుంది.

'కాపు రిజర్వేషన్లపై తప్పుదోవపట్టిస్తున్నారు'

అన్నారు. దావోస్‌లో మంత్రి లోకేశ్ బృందం సత్ఫలితాలు సాధిస్తోందని, ఏపీలో పెట్టుబడులపై అనేక కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయన్నారు. డెలాయిట్, విప్రో, ఎజైల్ గవర్నెన్స్, స్విస్ రే సంస్థలు ముందుకు వచ్చాయని చంద్రబాబు తెలిపారు. కార్యకర్తలు నిరంతరం పార్టీ కోసం పరితపిస్తారని.. 36 ఏళ్లుగా పార్టీ జెండా భుజాన మోస్తున్నారని కొనియాడారు. అంతా ఐక్యంగా పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.



స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ

కోస్తా ఎన్ కౌంటర్, ఏలేశ్వరం : స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. నేతాజీ సుభాష్ జయంతిని పురస్కరించుకుని పట్టణంలో బుధవారం స్థానిక మార్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నేతాజీకి ఘనంగా నివాళులర్పించారు. మార్స్ కంప్యూటర్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు అడపా దుర్గారావు నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఆంగ్లేయుల చెర నుండి భారతదేశాన్ని సైనికులతో పోరాడిన సమరయోధుడు సుభాష్ చంద్ర బోస్ అని అన్నారు. అహింసా మార్గంలో స్వాతంత్ర్యం లభించదని ఆయుధాలను చేపట్టి స్వాతంత్ర్యాన్ని సాధించగలమనే నినాదాన్ని నేతాజీ లేవనెత్తారన్నారు. ఈ కార్యక్రమంలో సోము వెంకటేష్, శిష్లా సుబ్రహ్మణ్యం, పద్మావతి, వెలుగూరి జయంతి, భవాని, కడబాల అచ్చిత తదితరులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం



కోస్తా ఎన్ కౌంటర్, ఏలేశ్వరం : పట్టణ అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని మున్సిపల్ వైస్ చైర్మన్ పైల సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక నగర పంచాయతీ పరిధిలో ఉన్న మొక్కరావు కాలనీ సుమారు రూ. 4 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి మున్సిపల్ చైర్పర్సన్ కొప్పాడ పార్వతి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అన్ని వార్డులను అభివృద్ధి చేస్తున్నామని, పలు వార్డుల్లో డ్రైనేజీలు, సిమెంట్ రోడ్లను నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సుంకర రాంబాబు, గొడుగు నాగేంద్ర, బూర్లు సత్తిబాబు, సతివాడ రాజేశ్వరరావు, కొప్పద రమేష్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


వృద్ధులను ఆదుకోవాలి



కోస్తాఎన్కౌంటర్, రావులపాలెం : వృద్ధులను ఆదుకోవలసిన బాధ్యత సమాజం లో మన అందరి పైన వుందని కేంద్ర యువజన అవార్డు గ్రహీత అనూస్ సంస్థ వ్యవస్థాపకుడు చింతా మోహిత్ కృష్ణ పిలుపు నిచ్చారు స్థానిక మాజిక్ హౌస్ లో అక్షర దర్పణ కళా వేదిక లో అనూస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రావులపాలెం భాస్కర హోటల్ అధినేత గిలుగూరి ఆదిరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా వ ృద్ధులకు బియ్యం మందులు దుప్పట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పదాల రామ కృష్ణ రెడ్డి గొలుగూరి సత్యనారాయణ రెడ్డి కె నాగిరెడ్డి సత్తి వెంకట రామిరెడ్డి శ్రీరామ్ బ్రదర్స్ గోగుల నాగేశ్వర రావు భారత్ బుక్ ఆఫ్ రికార్డ్స్ చీఫ్ ఎడిటర్ శ్రీమతి కె అన్నపూర్ణ ఆంధ్రా బుక్ ఆఫ్ రికార్డ్స్ చీఫ్ ఎడిటర్ సీ. ఏస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ఐదు ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలి

- విశ్వకర్మ/ విశ్వ బ్రాహ్మణులకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలి
- ముఖ్యమంత్రిని కోరిన కామాచార్యులు



కోస్తాఎన్కౌంటర్, రాజమహేంద్రవరం : విశకర్మ/విశ్వ బ్రాహ్మణులకు 5 ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని జాతీయ బిజి సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు ఎడి కామాచార్యులు సిఎం చంద్రబాబుకి విజ్ఞప్తి చేసారు. మంగళవారం మధ్యాహ్నం విజయవాడలోని సిఎం నివాసం వద్ద కలిసి ఈ మేరకు విజ్ఞాపన అందించారు. ఈ సందర్భంగా కామాచార్యులు మాట్లాడుతూ విజయవాడలో నిర్వహించిన బిసి ధర్మదీక్ష విజయవంతంగా జరిగిందన్నారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరైన సంఘీభావం తెలిపారని కృతజ్ఞతలు చెప్పారు. ధర్మ దీక్ష ద్వారా బిసిలకు న్యాయం చేయాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లామన్నారు. బిసిలకు 100 ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని వాటిలో 30 స్థానాలు మహిళలకు కేటాయించాలని చంద్రబాబును కోరారు. బిసి సబ్ ప్లాన్ అమలు చేయాలని, బిసి కమీషన్ చైర్మన్‌ను వెంటనే నియమించాలని కోరినట్టు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో జాతీయ మహిళా అధ్యక్షురాలు మల్లి నిర్మల, రాష్ట్ర మహిళాధ్యక్షురాలు వెంకటేశ్వరి, గుంటూరు జిల్లా అధ్యక్షురాలు నాగ రాజకుమారి, అధికార ప్రతినిధి మీసాల సూర్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పివిఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

బూత్ కమిటీలు పటిష్టంగా పని చేయాలి



కోస్తాఎన్‌కౌంటర్, అనపర్తి ప్రతినిధి : రాబోయే ఎన్నికలలో బూత్ కమిటీ కన్వీనర్‌లు అప్రమత్తంగా ఉండాలని,వారు పోలింగ్ పట్ల పూర్తి స్దాయిలో అవగాహన కలిగి ఉండాలని వైయస్ఆర్ సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి,విజయనగరం జిల్లా పార్లమెంటరీ బూత్ కమీటీల ఇన్‌చార్జ్ యస్,బాబిరెడ్డి అన్నారు. అనపర్తి మండలం రామవరంలో విలేఖరులతో జరిగిన ఇష్టాగోష్టి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో బూత్ కమిటీల కన్వీనర్‌లే కీలకమని,వారి పని తీరుపైనే పార్టీల జయాపజయాలు ఆధారపడి ఉంటాయన్నారు. ప్రస్తుత రాష్ట్ర పరిస్దితులపై ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని,అధికార పక్షం ఏ తప్పుడు పని చేసినా వారి నాయకులకు ఒప్పుగానే కనపడుతుందని,రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించి ఆంధ్రా ప్రజలకు అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీతో తెలంగాణ ఎన్నికలలో పోత్తు పట్టుకోవడం తెలుగుదేశం పార్టీ నాయకులకు తప్పుగా కనపడటంలేదని,ఆఅక్రమ పోత్తును దేశప్రయోజనాల కొసం అన్నట్లు బిల్‌డప్ ఇచ్చారన్నారు. మొదటి నుండి ఆంధ్రాకు ప్రత్యేక హోదా విషయంలో మానాయకుడు జగన్ ఒకే మాటపై ఉన్నారని,ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా విషయంలో ఏపార్టీ తమకు మద్దతు ప్రకటించినా ఆపార్టీతో కలిసి పని చేయడానికి సిద్దంగా ఉన్నామన్న విషయాన్ని జగన్ బాహటంగా ప్రకటించారని,ఆమాటకు కట్టుబడే ఆంధ్రాకు ప్రత్యేక హోదా ఇవ్వవలసిందేనని పట్టుబడుతున్న టిఆర్‌యస్ నేతతో జగన్ బేటీ అయ్యారని ఈవిషయమై తెలుగుదేశం పార్టీ నాయకులు వక్రబాష్యాలు చెబుతున్నారని,ప్రజలు ఈవిషయాన్ని గమనిస్తున్నారని అన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రంలో రూ87,612కొట్ల వ్యవసాయ రుణాలు ఉన్నాయని ఈ రుణాలన్నీ మాఫీ చేస్తానంటూ ముఖ్యమంత్రి తోలి సంతకం చేసారని,అయితే అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్ళు గడిచినా ఇప్పటి వరకు మూడూ విడతలలో మాఫీ చేసిన రుణాలు సుమారు రూ14,497కోట్లు మాత్రమేనని,మిగతా రుణమాఫీ ఎప్పుడు జరుగుతుందా అని రైతులు చకోరపక్షులులా ఎదురుచూస్తున్నారు. గత ఎన్నికల ముందు జాబు కావాలంటే బాబు రావాలి ఇంటికో ఉద్యోగం అనే నినాధంతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వంఅయిదేళ్ళ పదవికాలం లో ఈనినాధాలను పూర్తిగా తుంగలోకి తోక్కింది. 2014 రాష్ట్ర విభజన తరువాత అవశేష ఆంధ్ర ప్రదేశ్‌లో 1,42,825పోస్టులు ఖాళీలు ఉన్నాయని కమలనాధన్ కమిటీ నివేదిక ఇచ్చిందని,ప్రభుత్వం 2016 లో 4,275 ఖాళీల భర్తీకి మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చిందని,వీటికి 15.99లక్షల మంది నిరుద్యోగులు ధరఖాస్తు చేసారని,ఇన్ని లక్షల మంది నిరుద్యోగులలో కేవలం 2వేల మందికి మాత్రమే ప్రభుత్వ ఉద్యోగాలు లభించడాన్ని బట్టి చూస్తేనిరుద్యోగులను బాబు ఏవిధంగా వంచించారో అర్దం అవుతుందన్నారు. అలాగే తమనేత జగన్ 2017 జూలైలో ప్రకటించిన నవరత్నాల హామీలను కూడా ఒక్కోక్కటిగా కాఫీ కొడుతున్నారన్నారు. డ్వాక్రా రుణాలు అన్నిపూర్తిగా మాఫీ చేస్తామనిగత ఎన్నికల సమయంలో పోదుపు సంఘాలకు ఇచ్చిన హమినీ తుంగలోకి తోక్కిన బాబు ఇప్పుడు పసుపు కుంకుమ పేరుతో రూ10వేలు ఇచ్చేందుకు పెద్ద ఎత్తున ప్రచారం చేసుకోవడం,హడావిడిగా పెన్షన్ పెంచుతున్నట్లు ప్రకటన చేయడం ప్రజలను వంచించమే నన్నారు. ఈఎన్నికల జిమ్మిక్కులను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని,రాబోయే ఎన్నికలలో తమ పార్టీ గణ విజయం సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేస్తున్నారని, జగన్‌ను ముఖ్యమంత్రిని చేస్తే దివంగత నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపట్టిన పలు సంక్షేమ పధకాలతో ప్రజా రంజక పాలనను జగన్ అందిస్తారని ప్రజలు ఎన్నికల గురించి ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

అమలాపురం వైశ్యసంఘ

అధ్యక్ష, కార్యదర్శులుగా నంబూరి, వరదా

కోస్తాఎన్‌కౌంటర్, అమలాపురం : అమలాపురం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి వైశ్యసంఘ సర్వసభ్యసమావేశం మంగళవారం నచ్చగోళ్ళ జనార్ధనరావు కళ్యాణమండపంలో సంఘ అధ్యక్షులు యెందూరి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో ఇప్పటి వరకూ జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను తెలుపుతూ సంఘ పటిష్టకు అందరూ కృషిచేయాలని కోరారు. అనంతరం 2019-2021సంవత్సరాలకు నూతన అధ్యక్షుని ఎన్నికను రాష్ట్ర ఆర్యవైశ్యమహాసభ పూర్వపు కార్యదర్శి కొల్లూరి చినబాబు ప్రతిపాదించగా సర్వసభ్యసమావేశంలో పాల్గోన్న సభ్యులందరూ సంఘ నూతన అధ్యక్షునిగా నంబూరిమూర్తిబాబును, ప్రదాన కార్యదర్శిగా వరదా సూరిబాబును,కోశాధికారిగా తటవర్తి బంగా రంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికకాబడిన మూర్తి, సూరిబాబు, బంగారంలు మాట్లాడుతూ సభ్యులు తమపై ఉంచిన బాధ్య తను గుర్తెరిగి సంఘ అభివృద్ధికి పాటుపడతామన్నారు. తోందరలోనే పూర్తిస్దాయి కార్యవర్గన్ని ఏర్పాటుచేసి నూతన కార్యవర్గంతోపాటు ప్రమాణస్వీకారం చేస్తామన్నారు. ఈసందర్బంగా గడియార స్తంభం సెంటర్ లోని జాతిపిత, మహాత్మగాంది విగ్రహానికి సర్కూలర్ బజార్‌లోని



అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో సంఘ సభ్యులు వంకాయల కాశీ, నంబూరి సత్యనారాయణ మూర్తి, యెండూరి వెంకట్రామయ్య లతోపాటు పటువు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దేశ ప్రజల ఐక్యతను నేతాజీ స్ఫూర్తితో సాదిద్దాం : ఎస్ఎఫ్ఐ



కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం : దేశ ప్రజల ఐక్యతను నేతాజి సుభాష్ చంద్రబోస్ సూర్తితో సాదిధాం అని ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి బి.పవన్ పిలుపు నిచ్చారు. నేడు నేతాజి జయంతి సందర్భంగా రాజమహేంద్రవరం నగరంలో ఆర్.టి.సి. బస్‌స్టాండ్ నుండి షల్టాన్ హోటల్ మీదుగా తాడితోట సెంటర్ వరకు ఎస్.ఎఫ్.ఐ ఆద్వర్యంలో విద్యార్థులతో ఐక్యత ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.పవన్ మాట్లాడుతూ నేతాజి దేశ స్వాతంత్రం కోసం ఇండియన్ నేషనల్ ఆర్మిని స్థాపించి బ్రిటీష్ సామ్రాజ్య వాదంపై పోరాడాడని అన్నారు. ఉన్నత చదువులు చదివినా వ్యక్తిగత స్వార్థం చూసుకోకుండా బ్రిటీష్ వారి నుండి దేశానికి విముక్తి కోసం ఉధ్యమాన్ని నడిపిన యోదుడని కొనియాడారు. నేడు పాలకులు స్వాతంత్ర్య సమరయోధులు సంపాదించిన స్వతంత్ర దేశాన్ని వారి స్వార్థంతో విచ్చినం, విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజలను చిల్చుతున్నారని అన్నారు. నేతాజి స్ఫూర్తితో దేశ ప్రజలలో విశాల ఐక్యతను పెంచుకునేందుకు విద్యార్ధులు, యవత కృషి చేయ్యాలని ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి ఎన్.రాజా అన్నారు. దేశ అభివృద్ధిని సాధించే పద్దతులలో ముందుకు వెళ్ళేందుకు యువత జరుగుతున్న అన్ని విషయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుభాష్ చంద్రబోస్ వేషదారణలో తేజ, ఆదిత్య డిగ్రి కళాశాల డైరెక్టర్ ఎస్.పి. గంగిరెడ్డి, ప్రిన్సిపాల్ కె.సి. సాగర్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ నాగేశ్వరరావు, శ్రీ రాజా డిగ్రి కళాశాల విద్యార్థులు, ఆదిత్య డిగ్రి కళాశాల విద్యార్థిని, విద్యార్దులు, ఎస్ఎఫ్ఐ నాయకులు సతీష్, శరత్, వినయ్, సుబాష్, సాల్‌మన్ తదితరులు పాల్గొన్నారు.

పాటల రచయిత చంద్రబోస్‌కు

హుస్సేన్‌సా కవి పురస్కారం



కోస్తా ఎన్‌కౌంటర్, భీమవరం : భీమవరం పట్టణంలో జువ్వలపాలెం రోడ్డు ఆనంద ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన డాక్టర్ ఉమర్ ఆలిషా సాహితీ సమితి .శ్రీ విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం .పిఠాపురం డాక్టర్ ఉమర్ అలీషా 74వ వర్ధంతి మహాసభలో శ్రీ హుస్సేన్ షా కవి పురస్కార అవార్డు కార్యక్రమం నిర్వహించారు ఈ అవార్డు గ్రహీత ప్రముఖ సినీ గేయ రచయిత.గాయకుడు ఎన్నో అవార్డులు అందుకున్న శ్రీ కాను కుంట్ల చంద్ర బోస్ కు ఈ అవార్డు దక్కడం తో ప్రజలంతా సంతోషముతో హర్షం వ్యక్తంచేశారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నేను ఈప్పాటి వరకు నేను 3.300 ల సినిమా లకు పాటలు రచించానని తొలి సారిగా రాంచరణ్ హీరోగా నటించిన రంగస్థలం సినిమాలో ఒక పాట పాడే నని వరంగల్ జిల్లాకు చెందిన నేను హైదరాబాదులో జైన్ట్ కాలేజీలో చదువుకునే రోజుల్లో దర్శకులు ముప్పల నేనీ శివ ద్వారా డాక్టర్ డి.రామానాయుడు తాజ్ మహల్ సినిమా లో మొదటిసారిగా పాటలు పాడే అవకాశం ఇచ్చారని నా పాటలు ప్రేక్షక దేవుళ్ళు ఆదరించడంతో సుమారు 800 సినిమాలలో 3300 సినిమా పాటలు రచించానని నేను రాసిన పాటలకు ఆటో నంది అవార్డులు ఫిలింఫేర్ అవార్డులు అందుకున్న నని ఇప్పుడు కొత్తగా వచ్చే సినిమాల్లో.. దేవా. రామ్ చరణ్ తేజ్ చిత్రలహరి చిత్రాలకు పాటలు రాసి ఇస్తున్నానని అన్నారు పశ్చిమగోదావరి జిల్లా భీమవరం రావడం ఇది రెండోసారి అని మొదట భీమవరం బుల్లోడు ఆడియో లాంచ్ కి వచ్చాం అని రెండవసారి అమర్ అలీషా సాహితీ సమితి వారి ఆహ్వానం మీద ఈ పురస్కారం అందుకోవడానికి వచ్చానని ఆనందం వ్యక్తం చేశారు అలాగే భీమవరం లో ఉన్న పుణ్యక్షేత్రాలు పంచారామ క్షేత్రం సోమేశ్వరుడు భీమవరం ఇలవేల్పు మావుళ్ళమ్మ తల్లి ని దర్శించుకుందామని అలాగే మన తెలుగు భాషపై మమకారం పెంచుకోవాలని .. మన భాష బలహీనమైతే బంధం దెబ్బతింటుందని మాత ృభాష మించి శక్తివంతమైన భాష ఏదీ లేదని అలాగే అయిన అనర్గళంగా తెలుగు గురించి కొన్ని పదాలు చెప్పారు తెలుగంటే గోదావరి.. తెలుగంటే గోంగూర తెలుగంటే మమకారం అనేక తెలుగు భాషా పదాలను మాట్లాడి అందరి హ ృదయాలను దోచుకున్నారు ఈ సందర్భంగా డాక్టర్ ఉమర్ అలీ షా మాట్లాడుతూ తమ పీఠం ద్వారా ఈ కవి పురస్కారాన్ని గొప్ప పాటల రచయిత చంద్ర బోస్ కందించడం చాలా ఆనందంగా ఉందన్నారు ఆధ్యాత్మిక పీఠం ద్వారా ఆధ్యాత్మిక భావన కలిగేలా ప్రవచనాలు ప్రజలకు తెలియజేసి వారిలో భక్తి భావాలు పెంచేందుకు యువత భక్తి మార్గాన్ని నడిచేందుకు సాహితి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఫిబ్రవరి. 9.10.11. తేదీల్లో పిఠాపురం ఆశ్రమం నందు వేలాది మంది భక్తులు సభలు నిర్వహిస్తామని ఈ సభను దిగ్విజయం చేసిన ఆధ్యాత్మిక భక్తులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా శ్రీషిర్డీ సాయిబాబా, శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవార్ల మందిర 4వ వార్షికోత్సవం



కోస్తా ఎన్ కౌంటర్, జీలుగు మిల్లి : జీలుగు మిల్లిలో వేంచేసియున్న శ్రీ సమర్ధ సద్గురు షిరిడీ సాయినాధుని మరియు శ్రీ వాసవి కన్యకాపర మేశ్వరి అమ్మవార్ల మం దిర 4వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకు బాబా మేలు కొలుపు మొదలు కుని కాగడ హారతి, మంగళస్నానం, పంచా మృతాలతో అభిషేకం, చందనోత్సవం, విశేష మైన పళ్ళతో అష్టోత్తర పూజ, మహానైవేధ్యం, మధ్యాహ్న హారతి కార్యక్రమాలు ధన్వంతరి గురువు ఆధ్వర్యంలో భక్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం గ్రామంలోని పలు వీధులు గుండా సాయి పల్లకిని ఊరేగించారు. ప్రతి గురువారం బాబావారి ఆలయంలో సుమారు 300 మంది పేదలకు నిర్విఘ్నంగా భక్తుల సహాయ సహకారాలతో అన్నదానం నిర్వహిం చడం జరుగుతుంది. భక్తులు శక్తి మేరకు అన్నదనమునకు సహకరించి బాబావారి క ృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహుకులు పైడి వ్యాసం మూర్తి మనవి చేశారు. ఈ వార్షికోత్సవంలో కక్కిరాల రామా రావు, కక్కిరాల సుబ్బారావు, కంకిపాటి నాగభూషణం, చిట్లూరి చంద్ర రావు, భక్తులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమాతో ఆర్థిక సహాయం



కోస్తాఎన్‌కౌంటర్, కరప : నిరుపేద కుటుంబాల్లో చంద్రన్న బీమా వెలుగులు నింపుతుంది. చనిపోయిన వ్యక్తులను తేలేకపోయినా ఆ కుటుంబాలకు ఆర్థిక ఆసరా కల్పిస్తుంది. కేవలం రూ 15 చెల్లిస్తే రూ 5 లక్షల ప్రమాద బీమా, సహజ మరణానికి రూ 2 లక్షలు చెల్లిస్తున్నారు . కరప గ్రామానికి చెందిన ఆత్రేయపురపు సుబ్బారావు భార్య వల్లి దేవి (58) గుండెపోటుతో మరణించారు. మంగళవారం రాత్రి ఆమె మ ృతి చెందగా బుధవారం ఉదయం భీమా మిత్రతో పాటు యానిమేటర్ సత్య అక్కడికి చేరుకుని మ ృతదేహం కూడా తీయక ముందే మ ృతురాలి భర్తకు రూ 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మిగిలిన మొత్తాన్ని బ్యాంకు ఖాతాలో వేస్తారని తెలిపారు. అలాగే గ్రామానికి చెందిన మాధవి మ ృతి చెందగా ఆమె భర్తకు రూ 5 వేలు అందజేశారు. దీంతో చంద్రన్న బీమా పట్ల సర్వత్ర వర్షం వ్యక్తం అవుతుంది. సేవా మిత్రా ఏరియా కో-ఆర్డినేటర్లు డిహెచ్ వి సాంబశివరావు, గుబ్బల ప్రసాద రావు, మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలుల చేతుల మీదుగా ఈ సహాయాన్ని అందజేశారు.

నేతాజీకి ఘన నివాళి



కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం కల్చరల్ : ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా రాజమండ్రి ఆదిత్య డిగ్రీ కళాశాలల విద్యార్థులు ఎస్.ఎఫ్.ఐ విద్యా ర్థులతో కలిసి ఆదిత్య కళాశాలల నుండి ఆర్.టి.సి కాంప్లెక్స్ మీదుగా షెల్టన్ హెూటల్ సెంటర్ మీదుగా కళాశాలకు "జోహార్ సుభాష్ చంద్రబోస్" అంటూ నినదిస్తు ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని జెండా ఊపి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్.పి.గంగిరెడ్డి నిర్వ హించారు. అనంతరం ఆదిత్య డిగ్రీ కళాశాలల లైబ్రేరీలో నేతాజీ జయంతి సభ నిర్వ హించబడింది. ముందుగా ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్.పి.గంగిరెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి నేతాజి చిత్రపటానికి పూల మాలను అలం కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతాజి నిష్కలంగా స్వతంత్ర సమరయోధుడని సివిల్ సర్వీసస్ చదివి కూడా దేశ స్వతంత్రం కోసం ఉద్యోగాన్ని వదులుకుని, కొంతకాలం కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసి, సిద్ధాంత పరంగా గాంధీగారితో విభేదించి ఫార్వర్డ్ బ్లాక్ ను స్థాపించి విప్లవ పోరాట యోధుడుగా స్వతంత్ర్య సమరాన్ని సాగించిన మహానీయుడు బోస్, ఆనాడే " అజాద్ హింద్ ఫౌజ్' ను స్థాపించి "మీరు దేశంకోసం రక్తాన్ని చిందించండి. నేను స్వాతంత్ర్యాన్ని తీసుకుని వస్తాను" అన్న నాయకుడు నేతాజీ అని, ఆయన ఆశయాలను అందరు కూడా ఆచరించాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్స్ కె.సి.సాగర్, సి.ఫణికుమార్లు మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ జీవిత విశేషాలను, నిష్కలంగా దేశభక్తిని, పోరాట పటిమను వివరిస్తూ ఆయనను స్ఫూర్తిగా తీసుకుని దేశ ప్రగతి కోసం యువత పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యా ర్థులతో పాటు ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్.నాగేశ్వరరావు, లైబ్రేరియన్ సుధాకర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



కోస్తా ఎన్ కౌంటర్ , రాయవరం : అనపర్తి గ్రామములో ఎర్రకాలువ వంతెన సమీ పంలో జరిగిన రోడ్డు ప్రమాధంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. వివర లోనికి వెళితే అనపర్తి గ్రామమునకు చెందిన లారీ తవుడు లోడుతో పొల మూరు నుండి దుప్పలపూడి వైపునకు వెళు చుండగా ఎర్రకాలువ వంతెన దగ్గరకు వచ్చే సరికి ఎవరో వ్యక్తి లారీ వెనుక భాగమున చక్రల క్రింద పడి అక్కడికి అక్కడే మృతిచెందినట్లుగా తెలుస్తుంది. మృతిని వివరాలు ఇంకను తెలియరాలేదు. మృతుడు నీలం రంగు ప్యాండు, లైట్ గోదుమరంగు సారలు కలిగిన షర్టు ధరించి వున్నాడు. లారీ వారిది ఏ విధమైన తప్పిదం లేదని మృతుడు మద్యం సేవించి వున్నాడని లారీ వెనుక భాగమున పడి మృతి చెందాడని అక్కడి స్థానికులు తెలిపారు. మృతిని వివరాలు యింకను తెలియరాలేదని అనపర్తి పోలీస్ వారు తెలిపారు.



చిత్ర పరిశ్రమకు చెందిన వ్యక్తిని పెళ్లి చేసుకోను

చిత్ర పరిశ్రమకు చెందిన వ్యక్తిని పెళ్లిచేసుకోనని అంటున్నారు అగ్ర కథానాయిక కాజల్ అగర్వాల్. ఈ మధ్య కాజల్ ఎక్కడికి వెళ్లినా పెళ్లి గురించే ఎక్కువగా ప్రశ్నలు అడుగుతున్నారట. ఈ నేపథ్యంలో తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కాజల్ తన పెళ్లి విషయాన్ని ప్రస్తావించారు. ప్రస్తుతం తన దృష్టి సినిమాలపైనే ఉందని అన్నారు. ఒకవేళ వివాహం చేసుకోవాల్సిన సమయం వచ్చినప్పటికీ చిత్ర పరిశ్రమకు చెందిన వారిని మాత్రం చేసుకోనని స్పష్టం చేశారు. తనకు సినీ పరిశ్రమలో ఎందరో స్నేహితులు ఉన్నారని, కానీ వాళ్లలో ఎవ్వరినీ జీవిత భాగస్వామిగా ఊహించుకోలేదని తెలిపారు. ఒకవేళ ఇండస్ట్రీకి చెందినవారు వచ్చినా అతను తన పనిని గౌరవించి, అర్థంచేసుకునే వ్యక్తి అయితే అప్పుడు ఆలోచిస్తానని పేర్కొన్నారు. ఒకప్పుడు కాజల్ ఓ సామాన్య వ్యక్తిని ప్రేమించారు. కానీ కాజల్ సినిమాలతో బిజీగా ఉండడంతో ఇద్దరి మధ్య విభేదాలు వచ్చాయి. ఆ తర్వాత విడిపోయారు. ఆ సమయంలో తానెంతగానో ఏడ్చానని ఒకానొక సందర్భంలో కాజల్ వెల్లడించారు. ప్రస్తుతం ఆమె 'భారతీయుడు 2' చిత్రంతో బిజీగా ఉన్నారు. శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కమల్ హాసన్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఇటీవల చిత్రీకరణ మొదలైంది.





మిస్ గ్రానీ.. బేబీ అయ్యింది

సమంత రూత్ ప్రభు కాస్తా సమంత అక్కినేని అయిపోయిన తరువాత ట్రెండ్ మారిపోయింది. ఇప్పుడు ఆచితూచి సినిమాలు యాక్సెప్ట్ చేస్తోంది. హీరోయిన్ పాత్రకు ప్రాధాన్యత వున్న సినిమాలకే ఒకె అంటోంది. యుటర్న్ లాంటి డిఫరెంట్ సినిమా చేసాక, చైతూతో కలసి మజిలీ సినిమా చేస్తోంది. ఈ సినిమాలో భర్తతో గిల్లి కజ్జాలు పెట్టకుంటూనే, భర్త లక్ష్యానికి సహకరించే పాత్రలో సమంత కనిపిస్తుంది. ఇక ఆ తరువాత శర్వానంద్ సరసన 96 మూవీకి ఓకె అంది. ఆ సినిమాలో కూడా హీరోయిన్ పాత్ర చాలా కీలకం. ఇవికాక కొరియన్ మూవీ మిస్ గ్రానీ ఆధారంగా చేస్తే ఓ సినిమాకు ఓకె చెప్పిన సంగతి తెలిసిందే. నందినీ రెడ్డి డైరక్షన్, నాగశౌర్య, ఇంకా మరో ఒకరిద్దరు చిన్న హీరోలు వున్నారు ఆ సినిమాలో. ఇప్పుడు సినిమాకు టైటిల్ ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. ఓ బేబీ అనే టైటిల్, ఎంత సక్కంగున్నావే అన్నది ట్యాగ్ లైన్ అని వినిపించింది. కానీ జస్ట్ బేబీ అని టైటిల్ వుంచాలని ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. ఓ బేబీ అనే కన్నా, బేబీ అని పెట్టి, కావాలంటే ట్యాగ్ లైన్ వాడుకోవచ్చని అనుకుంటున్నట్లు తెలుస్తోంది. సినిమాలో హీరోయిన్ క్యారెక్టర్ కాస్త టిపికల్ గా వుంటుంది. పైకి యంగ్ గా కనిపించే ఓల్డ్ లేడీ క్యారెక్టర్ అది. అందుకే ఆ సినిమాకు బేబీ అనే టైటిల్ ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. మాంచి ఆప్ట్ టైటిల్ పట్టేసారు.



కొత్త లవ్ జంటా?

సుశాంత్ సింగ్ రాజ్ పుత్ - సారా అలీ ఖాన్ జంటగా నటించిన 'కేదార్ నాథ్'పై వచ్చిన వివాదాల సంగతేమోగానీ బాక్స్ ఆఫీస్ దగ్గర మాత్రం ఆ సినిమా విజయం సాధించింది. ఈ సినిమా సారాకు బాలీవుడ్ డెబ్యూ ఫిలిం కావడం విశేషం. ఈ సినిమాలో సుశాంత్ - సారా ల మధ్య కెమిస్ట్రీకి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదిలా ఉంటే ఈ జంట రియల్ లైఫ్ లో కూడా లవ్ లో పడ్డారనే వార్తలు ఇప్పుడు బాలీవుడ్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. లాస్ట్ ఇయర్ దాదాపు బాలీవుడ్ లవ్ జంటలు అందరూ పెళ్ళి చేసుకొని లైఫ్ లో సెటిల్ అయ్యారు. రణబీర్-అలియా.. అర్జున్-మలైకా జంటల పెళ్లి బాజాలు మాత్రం ఈ ఏడాదిలో ఉంటాయని వార్తలు వస్తున్నాయి. సుశాంత్-సారా లు ఇంకా అంత దూరం పోలేదట గానీ డేటింగ్ మాత్రం స్టార్ట్ అయిందట. రీసెంట్ గా ఒక టాక్ షో లో ఎవరిపైన అయినా క్రష్ ఉందా అని అడిగితే ఒక హీరో పై క్రష్ ఉందని సారా చెప్పింది కానీ ఆ హీరో పేరు వెల్లడించలేదు. ఆమె వెల్లడించకపోయినా ఆ హీరో సుశాంతేనని బాలీవుడ్ వర్గాల వారు అంటున్నారు. ఈమధ్య సుశాంత్ తన 33 వ పుట్టిన రోజును జరుపుకుంటే సారా తన డెహ్రాడూన్ ట్రిప్ ను కుదించుకుని మరీ బర్త్ డే పార్టీకి హాజరయిందట. బర్త్ డే రోజు రాత్రి సుశాంత్ అపార్ట్ మెంట్ దగ్గరకు కేకుతో ప్రత్యక్షం అయిందని అంటున్నారు. అంతటితో ఆగితే ముంబై నుండి పొగ ఇక్కడిదాకా ఎందుకు వస్తుంది? ఆ కేకు కటింగ్.. ఈటింగ్ అయిన తర్వాత ఇద్దరూ కలిసి డిన్నర్ కు వెళ్ళారట. ఆ తర్వాత సారాను భద్రంగా వాళ్ళ ఇంటిదగ్గర దింపి మరీ సుశాంత్ తన ఇంటికి వెళ్ళాడట. దీంతో ఇది కొత్త బాలీవుడ్ ప్రేమ జంట అని వార్తలు గుప్పుమంటున్నాయి.

నవరత్నాలను కాపీ కొడితే గెలవరు : డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి





కోస్తాఎన్‌కౌంటరు, రాయవరం : నాలుగున్నర సంవత్సరాలు అధికారములో వున్న తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వచ్చే ఎన్నికల్లో ఓటమి భయంతో పట్టుకుందని అందుకే యిప్పటి వరకు గుర్తుకురాని ప్రజలపై దొంగప్రేమ చూపిస్తూ వారికి మా వైయస్ఆర్ సిపి అమలుచేస్తామని హామి యిచ్చిన నవరత్న పధకములను దొంగిలించి కొత్త పధకాలను అమలుచేస్తు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నరని కానీ వాటిని ప్రజలు నమ్మే స్ధితిలో లేరని అనపర్తి వైసిపి కో ఆర్డినేటర్ డా॥సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. బుధవారం పెదపూడి మండలం, సంపర గ్రామములో గ్రామ కన్వీనర్ యేరుబండి వెంకన్న ఆద్వర్యంలో కావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమంలో డా॥సత్తి సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. ముందుగా వంటవీటి మోహనరంగ, డా॥బి.ఆర్.అంబేద్కర్ విగ్రహలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం గ్రామమలో ప్రతి యింటికి వెళ్ళి నవరత్న పధకములకు ముద్రించిన కరపత్రములను ప్రజలకు పంపిణీ చేశారు. వచ్చే ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని ప్రజలు కోరారు. యీ సందర్భముగా డాక్టర్ మాట్లాడుతూ మా నాయకుడు జగన్మోహనరెడ్డి నిర్వహించిన ప్రజాసంకల్పయాత్రకు ప్రజలు బ్రహ్మరధం పట్టారని వైయస్ఆర్‌సిపి అధికారుమలోనికి రాగానే అమలుచేయనున్న నవరత్నపధకాలను ప్రజలు పూర్తిగా నమ్మరని, జగన్మోహనరెడ్డి అధికాములోకి వస్తే యిచ్చిన హామిలు అయిన నవరత్న పధకాలు అమలు తథ్యం అని ప్రజలు అనుకుంటూన్నారని అది చూసి ఓటమి తప్పదన్న ఆలోచనలో వున్న చంద్రబాబునాయుడు నవరత్న పధకములలో ఒకటైన పెన్షన్ పెంపుదలను ప్రకటన చేసి అమలుచేస్తున్నరని పెన్షన్ పెంపుదల ముమ్మాటికి జగన్మోహనరెడ్డి హామి యివ్వడం వల్లే జరిగిందని అన్నారు. అంతేకాక నవరత్న పధకాలలో రెండవ పధకమును కూడా దొంగిలించి రైతు రక్ష పేరుతో అమలుచేయటానికి సిద్దమయ్యారని, మా పార్టీ అధికారములోనికి రాగానే మా నాయకుడు జగన్మోహనరెడ్డి నవరత్న పధకాలు అమలుచేస్తానని ప్రకటిస్తా నవరత్న పధకాలు అమలుచేయడం కష్టమని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు సిగ్గువదిలేసి నవరత్న పధకాలను ఎలా అమలుచేస్తున్నారని ప్రశ్నించారు.గత ఎన్నికల్లో యిచ్చిన హామిలను అమలుచేయడంలో అమలుచేయకుండా ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మీరు ప్రజలను నిమ్మించటానికి చేస్తున్న ప్రయాత్నంను ప్రజలు నమ్మరని తెలిపారు. నిశ్వర్ధ రాజకీయలు, అతినీతి, అరాచకాలు చేస్తున్న మీ ప్రభుత్వన్ని, మీ నాయకులను ప్రజలు క్షమించరని మీరు ఎన్ని కొత్త పధకాలు పెట్టిన ప్రజలు మిమ్ములను నమ్మే పరిస్ధితులలో లేరని వచ్చే ఎన్నికల్లో మీకు ఓటమి తప్పదని అన్నారు.

కార్మిక నేస్తం.. టిడిపి ప్రభుత్వం



కోస్తా ఎన్‌కౌంటర్, సర్పవరం : అనుకోని ప్రమాదాలు జరిగి కార్మికులు వారి కుటుంబాలు ఇబ్బందులు పడాకూడాదాని ప్రభుత్వం కార్మికులకు నేస్తంగా నిలబడింది టిడిపి ప్రభుత్వ మే అని కాకినాడ రూరల్ శాసన సభ్యులు పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. బుధవారం రమణయ్య పేట పంచాయతీ రాయుడు పాలెం గ్రామంలో 10 లక్షలతో, రమణయ్య పేట పంచాయతీ కార్యాలయం పక్కన 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న షెడ్డు పనులను,మరో ఆరు లక్షల రూపాయలతో కాకినాడ రూరల్ ఆటో ఓనర్స్ మరియు డ్రైవర్స్ సంక్షేమ సంఘ భవనానికి ఎమ్మెల్యే దంపతులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో కాపులను గుర్తించి కార్పొరేషన్ ఏర్పాటుతోపాటు గా కేంద్ర ప్రభుత్వం అగ్రకులాల పేదవారికి 10 శాతం కల్పించిన రిజర్వేషన్లు 50 శాతం కేవలం కాపు వర్గానికి చెందేటట్లుగా చంద్రబాబు నిర్ణయం తీసుకోవడం ఎంతో శుభపరిణామమన్నారు. ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గుర్తించాలన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల హామీల లో చంద్రబాబు ఎర్రగా విమర్శలు గుప్పిస్తున్నారు అని ఆయన ఆరోపించారు. ప్రతిపక్షాలు ప్రభుత్వం ఏర్పాటు తర్వాత అమలు చేస్తామన్న సంక్షేమ కార్యక్రమాలు చంద్రబాబు ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా అమలు చేస్తుంటే ప్రతిపక్షాలు చూసి ఓర్వ లేక పోతున్నాయి అన్నారు. రమణయ్య పేట జనచైతన్య నగర్ లో కాకినాడ రూరల్ ఆటో ఓనర్స్ మరియు డ్రైవర్స్ సంక్షేమ సంఘం భవనానికి భూమి పూజ చేసిన అనంతరం ఆటో కార్మికులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఆటో కార్మికులకు రోడ్డు టాక్స్ శాశ్వతంగా రద్దు చేయడం జరిగిందన్నారు. ఆటో కార్మికుల పై పోలీసు వేధింపులు ఎక్కువయ్యాయని ఎమ్మెల్యేకు మొరపెట్టుకోగా పోలీస్ ఉన్నత వర్గాల తో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తా నన్నారు. ఈ కార్యక్రమంలో సంప్ర మార్కెట్ కమిటీ చైర్మన్ కర్రీ వెంకట్ రాజు, జెడ్ పి టి సి కాకరపల్లి సత్యవతి చలపతి, ఎంపీపీ పుల్ల సుధా చందు, కో ఆప్షన్ సభ్యులు మట్ట ప్రకాష్ గౌడ్, ఎం డి ఓ సుభాషిని,ఎంపీటీసీలు వెలగ రామకృష్ణ, మాత లక్ష్మణ్, ఇసుక పట్ల లక్ష్మీకుమారి, తెలుగుదేశం నాయకులు కడియాల చిన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

అధికారం కోసం.. బాబు రిజర్వేషన్ గారడీ

- కాపులు మోసపోవడాకి సిద్ధంగా లేరు

కోస్తా ఎన్ కౌంటర్, సర్పవరం : కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణాలకు చెందిన నిరుపేదలకు 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తే రాష్ట్రంలో ఏకంగా కేవలం కాపు సామాజిక వర్గానికి దానిలో 5 శాతం ప్రకటించడం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల గారడి అని బహుజన సమాజ్ వాది పార్టీ నాయకులు పిట్టా వరప్రసాద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బహుజన సమాజ్ వాది పార్టీ జిల్లా అధ్యక్షులు కాకరపల్లి రవికాంత్ స్వగృహంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో అగ్రవర్ణ కులాలకు చెందిన ఎన్నో కుటుంబాలు ఆకలితో అలమటిస్తున్నారు. దీనిని పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన అగ్రకులాల కు 10 శాతం రిజర్వేషన్ ప్రకటించడం జరిగిందన్నారు. అయితే చంద్రబాబు మాత్రం దీనిలో 50 శాతం అంటే ఐదు శాతం నేరుగా కాపులకి ఇవ్వడం మిగతా వారిని మోసం చేసినట్లు అవుతుంది అన్నారు. దీనిని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. జిల్లా అధ్యక్షులు రవికాంత్ మాట్లాడుతూ అంబేద్కర్ కలలు కన్న భారతావనిని చంద్రబాబు అపహాస్యం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 10 శాతం రిజర్వేషన్లు సగం కాపులకు ఇస్తానని చెప్పడం వారిని మోసం చేసినట్లు అవుతుంది అన్నారు. అందరికోసం ప్రకటించిన రిజర్వేషన్ ఒక వర్గానికి 50 శాతం ఇవ్వడం సాధ్యమయ్యే విషయం కాదని కాపు వర్గాలు గ్రహించాలన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు గారడీని అన్ని వర్గాలు తెలుసుకొని వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. నాలుగేళ్ల పాటు కేంద్ర ఇచ్చిన ఆర్థిక సాయంతో రాష్ట్రం అభివృద్ధి చేసి తానే అభివృద్ధి చేసినట్లు ప్రజలను మోసం చేయడం అందరూ గమనిస్తున్నారన్నారు. ఇప్పటికైనా బాబు గారడీలు మానుకోవాలన్నారు.



Printed, Published and Owned by **Jillella Kaladhara Babu,** Published at D.No. 4-15 Subbaraopeta, Rajahmundry, PIN CODE :533103, East Godavari District, Andhra Pradesh and Printed at Neo Press D.No.6-84, Saibaba Puntha Road, Hukumpet, Rajahmundry, PIN CODE :533103, East Godavari District. Andhra Pradesh. Editor : **Jillella Kaladhara Babu**, RNI No. 74435/2016. Ph. 8919754345. Email : costaencounter@gmail.com. AP POSTAL H/RMY/101/2018-20